www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 23 ఏప్రిల్ 2023

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పంటకోత ప్రయోగంలో 40 బస్తాల దిగుబడి

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ శివారు, మండలంలోని ఇప్పనపాడు గ్రామంలో రైతులు అనంతారపు చినవీర్రాజు, డి.మురళీకృష్ణల పొలాల్లో వరిపంట కోత ప్రయోగాన్ని శనివారం రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. 5 చదరపు మీటర్ల కొల తలతో ఎంటియు 3626 రకం 28.150 కేజీలు వచ్చిందని అధికారులు తెలిపారు. సుమారుగా 40 బస్తాల దిగుబడి వచ్చిందన్నారు.రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ధాన్యంకొనుగోళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్మితే ప్రస్తుతం రబీ పంట ధాన్యం కొనుగోలు ప్రారంభించడంతో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు చేపట్టాలని ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక దష్టి సారించి దళారులు ప్రమేయం లేకుండా చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు. మద్దతు ధర వస్తుందని ధాన్యం ప్రభుత్వానికి అమ్మితే 21 రోజులు కాదు కదా నెలలు గడిచినా ప్రభుత్వం రైతులకు నగదు చెల్లించడం లేదు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతు ఖాతాలో నగదు జమ చేస్తామని ప్రభుత్వం చెబుతున్న మాట నిజం కాదని రైతులు చెబుతున్నారు. రైతు ధాన్యం అమ్మిన నగదుసరైన సమయానికి అందకపోవడంతో ఆ ప్రభావంతో తర్వాతి పంట పెట్టుబడి కూడా ఇబ్బంది అవుతుంది. దీంతో అధిక మంది రైతులు దళారులు వ్యాపారులు పైన మొగ్గు చూపుతున్నారు. దీని ఫలితం రైతులకు మద్దతు ధర కోల్పోవాల్సి వస్తుంది. ప్రభుత్వం ఏ గ్రేడ్ 75 కిలోల బస్తా రూ.1550, క్వింటాలు రూ.2060 కాగా సాధారణ రకం 75 కేజీలు బస్తా రూ.1530, క్వింటాలు రూ.2040 రావాలి. కానీ రూ.1250 నుంచి రూ.1300 మధ్య లోనే రైతుల నుంచి దళారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. దీని వల్ల రైతులు సుమారు రూ.200 రూపాయలు నష్టపోతున్నారు. రైతుకు మద్దతు ధర దక్కడం లేదు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెట్టే నిబంధనలతో రైతు చేసేదేమీ లేక మళ్లీ దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇ క్రాప్ నమోదు కాక రైతులు పండించిన పంట రైతు భరోసా కేంద్రాలు అమ్మలేకపోతున్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాల్లో దాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో వేసినా ధాన్యం బస్తా కు ముందుగా దళారి మాట్లాడుతున్న రేటు ప్రకారం రైతులకు చెల్లించాల్సిన మిగిలింది దళారుల జేబులోకి వెళుతుంది. దీంతో రైతులు పండిన పంటకు గిట్టుబాటు ధర రాక కుదేలు అవుతున్నాడు.

ధాన్యం బస్తాలు పట్టుబడి పడుతున్న రైతులు

ప్రభుత్వ నిబంధనలు ఇలా..

రైతులు పండించిన ధాన్యం లో మట్టి రాళ్లు చెత్త పొల్లు వంటివి ఒక శాతం మించకుండా ఉండాలని రంగు మారిన మొలకెత్తిన పురుగులు పట్టిన ధాన్యం 5 శాతం మించకూడదని నిబంధనలు ఉన్నాయి. అలాగే రైతులు రైతు భరోసా కేంద్రాల్లో తప్పనిసరిగా ఇ క్రాప్ నమోదు చేయించుకోవాలి. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా రైతు ధాన్యము కావడానికి వీలులేదు.

ధాన్యానికి మద్దతు ధర కోసం..

రైతు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం ద్వారానే ధాన్యం కొనుగోలు చేస్తామని తెలుపుతున్నారు. రైతులు దళారులు మధ్యవర్తుల చేతిలో మోసపోకుండా నేరుగా రైతు భరోసా కేంద్రం సంప్రదించి తాము పండించిన పంటకు మద్దతు ధర పొందాలని తెలుపుతున్నారు. ధాన్యం అమ్మిన 21 రోజుల్లోపు లో రైతు ఖాతాలో ప్రభుత్వం నగదు జమ చేస్తుందని వారు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపు

- సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారభేరి యాత్ర ప్రారంభం
- పలు చోట్ల బహిరంగ సభలు

ప్రజాశక్తి-రాజోలు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలనను ఐక్యంగా పోరాడి ఎండ గడదామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్ర మాల్యాద్రి రాజేంద్ర, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు పిలుపునిచ్చారు. శనివారం సఖినేటిపల్లి గొంది గ్రామంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార భేరి యాత్ర ప్రారంభించారు. సిపిఎం మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు తెలియజేసి చైతన్యం తీసుకొచ్చేందుకు నేటి నుంచి 27వ తేది వరకు రాజకీయ ప్రచార యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలుత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం విధానాలు పెను ప్రమాదకరంగా మారుతున్నాయని తెలిపారు. ఆర్థిక అసమానతలు పెరిగాయన్నారు. రాష్ట్ర విభజన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. భారత సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దారాదత్తం చేస్తోందనిమండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆగ్రహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా, విభజన హామీ చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్ర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. పోలవరం ప్రాజెకును కేంద్ర ప్రభుత్వం పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్రరావు, సిపిఐ ఎరియా కన్వీనర్ దేవా రాజేంద్రప్రసాద్, మహిళ సంఘం జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, చవ్వాకుల సూర్యప్రకాశరావు, తాడి శ్రీరామ్మూర్తి, పుల్లేశ్వరరావు,ఆనంద్, వెంకట్ పలువురు పాల్గొన్నారు.

మామిడికుదురు కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ, సిపిఎం పార్టీలు ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త ప్రచార భేరిలో భాగంగా శనివారం మామిడికుదురు చేరుకుంది. మలికిపురం నందు సిపిఐ రాజోలు నియోజక వర్గ కార్యదర్శి దేవ రాజేంద్ర, సిపిఎం రాజోలు కార్య దర్శి పితాల రామచంద్ర రావు ఆధ్వర్యంలో ప్రచార భేరి మొదలైనది.ముందుగా గొంది గ్రామం లో బహిరంగ సభ జరిగింది. ఈ సభ కి సిపిఐ నాయకులు దేవా రాజేంద్ర, సిపిఎం నాయకులు పితాల రామచంద్ర రావు అధ్యక్షత వహించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ నాయకులు ఆంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ విద్యా, వైద్య , రంగాలను నిర్వీర్యం చేసేలా నూతన జాతీయ విద్యా విధానాన్ని దేశంలో అమలు చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ పరిశ్రమలని అమ్మేస్తూ దేశంలో నిరుద్యోగ యువతను మోసం చేస్తూ, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకు రావాలని ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని ముందుకు నడిపే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు గండి రవికుమార్, చెల్లుబోయిన తాతారావు, సిపిఎం జిల్లా కమిటీ సబ్యాలు గుదే దుర్గాప్రసాద్, టి.నాగవరలక్ష్మి, మ సూర్య ప్రకాష్,తాడి శ్రీరామ్ మూర్తి, వెంకట్, సురేష్, పుల్లెల ఆనంద్, మెడిచర్ల సత్యనారాయణ, ప్రజానాట్యమండలి కళాకారులు శామ్యూల్, ప్రేమానందం, అర్జున్, రమణ, పలువురు సిపిఐ, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

గొంది గ్రామంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి

మామిడికుదురులో ప్రచారజాత

టిడ్కో సముదాయంలో పథకాలు అందించాలి

ప్రజాశక్తి-అమలాపురం

బోడసకుర్రు టిడ్కో ఇళ్లల్లో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు అక్కడే రేషన్, పథకాలు, పెన్షన్ అందించేలా పిడిఎఫ్ ఎంఎల్‌సి శనివారం జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ బోడసకుర్రులో నిర్మించి నటువంటి ఇళ్ళలో ఉంటున్న వారి ఆధార్ చిరునామా అమలాపురం పట్టణంలో ఇతర పరిసర ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం వారు టిడ్కో ఇళ్ళల్లో నివాసం ఉంటున్నారన్నారు. ఈ లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం, పెన్షన్లు ఇతర ప్రభుత్వ పథకాలు తీసుకొనుటకు అమలాపురం లేదా వారు నివాసం ఉన్న పాత ఇళ్లకు వెళ్ళి తీసుకోవలసి వస్తుందన్నారు. దీంతో వారికి ప్రయాణ ఖర్చులు భారమన్నారు.

పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి

ప్రజా సంక్షేమం వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-రాజోలు

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. శనివారం వేగివారిపాలెం గ్రామంలో సర్పంచ్ పి.వెంకట లక్ష్మీ సత్య సాయి రామ్ ఆధ్వర్యంలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ సిఎం జగన్ దఢ సంకల్పంతో రాష్ట్ర అభివద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏ స్థాయిలో ఏ వర్గాలకు అందుతున్నాయనే వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అమలుచేస్తోందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు మట్టా శైలజా, సొసైటీ అధ్యక్షుడు కటకం శెట్టి ఆదిత్య, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాస్, సూరిశెట్టి బాబీ పలువురు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వరప్రసాదరావు

ఘనంగా ధరిత్రీ దినోత్సవం

ప్రజాశక్తి-కొత్తపేట

వి శ్వ క వి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో శనివారం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. ఎకనామిక్స్ హెచ్ఒడి రమాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన భూగ్రహం ప్రత్యేకమైన వాతావరణ పరిస్థితులను కలిగి ఉన్నదన్నారు. సమస్త ప్రాణికోటి మనుగడకు ఆధారమైన ఈ భూమండలాన్ని కాలుష్యం నుంచి రక్షించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పీడీ కనకరాజు మాట్లాడుతూ మానవ మను గడకు భూమి మూలాధారమని, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా భూమిని కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎకనామిక్స్ హెచ్ఒడి రమాదేవి, ఫిజికల్ డైరెక్టర్ కనకరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాల్గొన్న విద్యార్థులు

రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

రోడ్డు నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

రెడ్డిపల్లి, సింగిరాయపాలెం గ్రామంలో రూ.కోటి 80 లక్షలతో నిర్మిస్తున్న రహదారి నిర్మాణాన్ని శనివారం సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ పరిశీలించారు. నాణ్యత తో కూడిన మెటీరియల్ వాడి ఈ నూతన రోడ్డును నిర్మిస్తున్నామని సర్పంచ్ అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ శ్రీరామ్, కార్యదర్శి స్వాతి, నల్లా సతీష్, నిమ్మకాయల రాంబాబు, కె.రవి, బుజ్జి అల్లాడి సత్తిబాబు, కొలిశెట్టి ప్రకాష్, తవిటిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలలకు 39 మందికి ఎంపిక

ప్రజాశక్తి-మండపేట

విద్యా హక్కు చట్టంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు కల్పించిన ప్రయివేటు స్కూల్లో ఉచిత విద్యకు మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 39 మంది పేద విద్యార్థులు వివిధ ప్రయివేటు పాఠశాలలకు ఎంపికైనట్లు మండల విద్యా శాఖాధికారి నాయుడు రామచంద్రరావు తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఈనెల 25వ తారీకు లోపు విద్యార్హత సంబంధిత సర్టిఫికెట్లతో ప్రయివేటు పాఠశాలల్లో చేరాలన్నారు.

కార్టూ'నిజం'



అప్పట్లో మనం అందరినీ అధిగమించేశాం కద్సార్..!!

ఆలయాలకు దాతల విరాళం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల ఆలయాలకు దాతలు విరాళాలను శనివారం అందజేశారు. వివరాలు ఇవి..

రామచంద్రపురం ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ శనివారం రూ.50 వేల విరాళం అందజేశారు. శనివారం స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆలయ ఇఒ తారకేశ్వరరావుకు ఈ మొత్తాన్ని అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ పెట్ట శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ మండలి సలహా సభ్యులు బత్తుల అప్పారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం అంగరలో వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శాశ్వత అన్నదాన నిమిత్తం దాత రూ 50,116 విరాళం శనివారం అందజేశారు. అంగర గ్రామానికి చెందిన దాత పెద్దింటి నాగేశ్వరరావు పల్లాలమ్మ, దంపతుల కుమారులు పెద్దింశెట్టి సూర్య చంద్రరావు మంగాదేవి దంపతులు, వారి కుమారులు కష్ణ సాయి, వీర నాగారాం, దివ్య దుర్గ , ఫణి పద్మ కుమార్‌లు ఈ విరాళాన్ని కమిటీకి అందజేశారు. దాతలను ఆలయ అర్చకులు కె.బాల బాలాజీ ఆచార్యులు, కమిటీ సభ్యులు స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు. **మామిడికుదురు** పాశర్లపూడి బాడవకు చెందిన ఆకుల రామకష్ణ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు స్వామి నాయుడు పద్మ దంపతులు రూ.12,558 నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళంగా ఇచ్చారన్నారు. దాత దంపతులకు ఆలయ ఎసి నాగవర ప్రసాద్ స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు. ఆలయానికి రూ.2 లక్షల 67 వేల 379 ఆదాయం వచ్చింది అన్నారు. 3,584 మంది యాత్రికులు దర్శనం చేసుకోగా 2,971 మంది అన్న ప్రసాదం స్వీకరించారన్నారు.

అంగర లో వెంకన్న ఆలయానికి విరాళం ఇస్తున్న దాతలు



భీమేశ్వరునికి రూ.50వేలు అందజేస్తున్న మంత్రి వేణు

అన్న దాన భవనానికి ..

ఆత్రేయపురం కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్మిస్తున్న అన్నదాన భవనా నిర్మాణానికి అర్ఆర్ డెవలపర్స్ సంస్థ తరపున పాత పాటి రామాంజనేయ రాజు దంపతులు రూ.10 లక్షలు అందజేశారు. ఈ విరాళాన్ని శనివారం ఎంఎల్ఎ చిర్ల జగ్గి రెడ్డి చేతుల మీదుగా ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజుకు అందజేశారు.

రాజోలులో యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

భీమ్ జ్యోతి యాత్రకు స్వాగతం

ప్రజాశక్తి-రాజోలు

సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నడుస్తున్న భీమ్ జ్యోతి యాత్రకు రాజోలు అంబేద్కర్ సామాజిక భవనం వద్ద దళిత నాయకులు స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బొంతు రాజేశ్వరరావు, రాజోలు వైస్ ఎంపిపి పొలుమూరి శ్యాంబాబు, సర్పంచ్ రేవు జ్యోతి, ఎమ్ఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు తెన్నేటి కిషోర్ తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు. దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో భీమ్ జ్యోతి యాత్ర సాక్షిగా అంబేద్కర్ ఆశయ సాధనకు పునరం కితం అవుతామని దళిత నాయకులు ప్రతిజ్ఞ చేశారు న్యాయ వాది జాలెం భాస్కరరావు అధ్యక్షత వహించారు. కార్యక్ర మంలో దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్ధన రావు, మట్టా ఏడుకొండలు, బయ్యా రాజు, గెడ్డం అనిల్, తెన్నేటి దిలీప్, మామిడికుదురు మండల అంబేద్కర్ యువ జన సంఘ అధ్యక్షులు కలిగితి పళ్ళం రాజు తదితరులు పాల్గొన్నారు.

చీరలు అందజేస్తున్న మల్లిబాబు తదితరులు

చీరలు, స్వీట్ల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు మాతమూర్తి భూషణం 12వ వర్ధంతి శనివారం జరిగింది.ఈ సందర్భంగా మల్లిబాబు కుటుంబ సభ్యులు వెయ్యి మంది నిరుపేదలకు చీరలు, స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.అనంతరం మల్లిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిబాబు సతీమణి భారతి, కుమార్తె మనస్విని, సురుచి సిబ్బంది పాల్గొన్నారు.

రూ.50 వేల స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

ఉచిత పాలిటెక్నిక్, కెరియర్ గైడెన్స్, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణకు హాజరైన విద్యార్థులకు రూ.50 వేలు విలువైన మెటీరియల్ అందజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం మాస్టర్ సారథ్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఈ శిక్షణ నిర్వహిస్తున్నారు. శనివారం 125 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరబ్రహ్మం మాట్లాడుతూ ఈ మెటీరియల్ చాలా విలువైనదని, విద్యార్థులు జాగ్రత్తగా ఉపయోగించుకుని శ్రద్ధగా చదివి, క్రమశిక్షణతో ఉండి రాయబోయే పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బిసి ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షులు కర్రోతు రాజశేఖర్, అధ్యక్షులు బొంతు లోకేష్, ప్రధాన కార్యదర్శి వుడతా వెంకటేశ్వరరావు, ట్రెజరర్ గుత్తుల నాగరాజు, మండల బిసి ఉద్యోగుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న రామబ్రహ్మం

బాల బాలాజీ ఆలయంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ ఆలయంలో అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో యాత్రికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగ పడుతుందన్నారు. చలివేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన ధర్మకర్తల మండలి ఛైర్మన్, దేవస్థానం అధికారులను ఎంఎల్ఎ అభినందించారు.

ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిములు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. ఒకరి కొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపు కొన్నారు.

మండపేటలో వేడుకల్లో పాల్గొన్న ముస్లిములు

రామచంద్రపురం ముస్లిములు నెల రోజులుగా చేస్తున్న ఉపవాస దీక్షలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ద్రాక్షారామ లోని షియా జామియా జాఫరి పెద్ద మసీదు లో మత గురువు మౌలానా మీర్జా అస్కరి హుస్సేన్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం విశిష్టతను తెలిపారు. నెల పాటు చేసిన ఉపవాస దీక్షలు విరమించారు. **మండపేట** రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లిములు దీక్షలు విరమించి రంజాన్ పర్వదినాన్ని వేడుకగా జరుపుకున్నారు. పట్టణంలోని కలువ పువ్వు సెంటర్ జామియా మసీదు, గాంధీనగర్, సైధిల్ పేట మసీదుల్లో నమాజులు చేసే ముస్లిములు స్థానిక రైతు బజార్ పక్కన నిర్మాణ దశలో ఉన్న షాదీఖానాలో రంజాన్ వేళ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మత గురువులు వారికి ఖురాన్ సందేశాన్ని అందించారు. షాదీఖానాలో ప్రార్థనలు పూర్తి చేసుకుని కలువ పువ్వు సెంటర్ జామియా మసీదుకు చేరుకున్నారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం జామియా మసీదులో కూడా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

కొత్తపేట రంజాన్ పండుగను పురస్కరించుకుని కొత్తపేట టౌన్ కమ్మిరెడ్డి పాలెంలోని జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ముస్లిములు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పవిత్రమైన ఖురాన్ అవతరించిన మాసాన్ని రంజాన్ పండుగగా జరుపుకుంటామని ముస్లిములు తెలిపారు.

కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు శనివారం ముస్లిములు ఘనంగా నిర్వహించారు. **మామిడికుదురు** నగరంలో ముస్లిము మత గురువును మండల జనసేన అధ్యక్షులు జాలం శ్రీనివాస రాజా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సత్కరించారు. ఈ సందర్భంగా ముస్లిములకు ఇఫ్తార్ విందు ఇచ్చారు

ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కంచర్ల బాబి పిలుపునిచ్చారు.శనివారం కాట్రేనికోన మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొత్తగూడెం రాంబాబు మాజీ సెక్రెటరీ శంక సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గ్రంధి నానిబాబు స్వగృహంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు సమావేశమయ్యారు. బాబి హాజరై మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఆర్యవైశ్యుల రాజకీయ, సామాజిక, సాంఘిక సమస్యలను చర్చించేందుకు ఆర్యవైశ్యుల మార్గదర్శి శ్రీఘాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం నాయకత్వంలో మే 7న రాజమహేంద్రవరంలె జరిగే ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం కోశాధికారి కంచర్ల కృష్ణ మోహన్, ఉపాధ్యక్షులు వాసవి సూరిబాబు, జోన్ కన్వీనర్ సింగంశెట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ గ్రంధి నానాజీ, కాట్రేనికొన చెయ్యేరు, చెయ్యేరు అగ్రహారం, పల్లంకుర్రు నడవపల్లి గ్రామాలకు చెందిన ముఖ్య ఆర్య వైశ్య నాయకులు హాజరయ్యారు. రెండు మండలాల నుంచి మే 7న జరిగే ఆత్మీయ సమ్మేళన సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తీర్మానించారు. శంఖ సుబ్రహ్మణ్యం, కొత్త గుండు రాంబాబు గోకవరపు సురేష్, చెరకు రాంబాబు, ఆదిత్య మునుకూరు వీరేశ్వర రావు, గ్రంధి నాగభూషణం, రమేష్ మణికంఠ తదితరులు పాలొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రం పరిధిలోని 33/ కెవి ఐ.పోలవరం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం, లైన్ ట్రీ కటింగ్ ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేయనున్నట్లు అమలాపురం డివిజినల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోకా రవికుమార్ శనివారం తెలిపారు. జి.వేమవరం, ఐ.పోలవరం, గుత్తెనదీవి, టి .కొత్తపల్లి, ఎదుర్లంక, పాతఇంజరం, జి.మూలపాలెం, గోగుల్లంక గ్రామాలకు మంగళవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

ఎన్నికైన నూతన కార్యవర్గం

విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో యువకులకు విద్య పట్ల అవగాహన కల్పించడమే ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ లక్ష్యమని నూతన కమిటీ ప్రకటించింది. ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ నియోజవర్గ సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థికంగా సాయం, పేదలకు ఐ హాస్పిటల్ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు, గ్రామాల్లో ఉన్న యువతను విద్య పట్ల అవగాహన పెంచుతూ గడపగడపకుఅంబేద్కర్ అనే ఆలోచన విధానం తదితర అంశాలపై ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ ఏర్పాటు చేశామన అన్నారు. ఫెడరేషన్ ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సందర్భంగా కమిటీలో కొన్ని మార్పు చేర్పులు చేసి ఇప్పుడుకొత్తగా కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. నూతన కమిటీ అధ్యక్షునిగా పోలినాటి వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా కొమ్ము సురేష్, ప్రధాన కార్యదర్శిగా బుంగరాజు, సంయుక్త కార్యదర్శులుగా వడ్డాది సత్తిబాబు, పోలినాటి సూర్యచంద్రరావు, గంపల పృథ్వీరాజ్‌లు కోశాధికారిగా వెంటపల్లి రామకృష్ణ తదితరులను ఎంపిక చేసినట్లు వివరించారు. నూతన కమిటీని పలువురు అభినందించారు.

నేరాలు ఘోరాలు

అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులు

అగ్నిప్రమాదంలో మూడు షాపుల దగ్ధం

రూ.2 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారంలో గల బళ్ల గేట్ మార్కెట్ వద్ద శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో మూడు షాపులు దగ్ధమయ్యాయి వీటిలో విప్పర్తి ఏడుకొండలు టైలరింగ్ షాపు ఆకుల కొండబాబుకు చెందిన గ్యాస్ రిపేరింగ్ సెంటర్, వాడపర్తి రామచంద్ర రావు చెందిన లాండ్రీ షాపు అగ్నికి ఆహుతి అయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు మొత్తం నష్టం రెండు లక్షల వరకు ఉంటుందని అగ్నిమాపక అధికారులు అంచనా వేశారు. రామచంద్రపురం అగ్నిమాపక సిబ్బంది ద్రాక్షారం పోలీసులు సకాలంలో స్పందించడంతో మంటలు మిగిలిన షాపులకు వ్యాప్తి చేయకుండా అరికట్టగలిగారు.

అనుమానాస్పదంగా వివాహిత మృతి

ప్రజాశక్తి-కొత్తపేట

పాము లక్ష్మి(ఫైల్)

వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కొత్తపేట ఎస్ఐ వి.మణికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వానపల్లి గ్రామ శివారు ఇందిరానగర్ కు చెందిన పాము లక్ష్మి(34) పాన్ షాప్ నిర్వహిస్తోంది. ఈనెల 15 వ తేదీ బయటికి వెళ్లిన ఆమె ఎంతసేపటికి రాకపోగా ఆమె కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లల్లో ఆచూకీ కోసం గాలించగా లభ్యం కాలేదు. అడ్డ కాలువ సమీపంలో రైతుకు చెందిన కొబ్బరి తోటలో నీరు పెట్టేందుకు వెళ్లిన కూలి పని చేస్తున్న వ్యక్తికి దుర్వాసన రావడంతో చూడగా అగ్రికల్చర్ పంపు నీటిలో మృతదేహం కనిపించింది. వెంటనే కుటుంబ సభ్యులకు తెలపగా పాము లక్ష్మి(ఆమె కట్టుకున్న చీర బట్టి గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే రావులపాలెం సీఐ ఎన్.రజిని కుమార్, కొత్తపేట ఎస్ఐ మణికుమార్ సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. దీనిపై మృతురాలి భర్త పాము కాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కేశనకుర్రు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న అప్పన్న చెరువు (అమృత సరోవర్)లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకట పతిరాజు సొంత నిధులతో ఉపాధి కూలీలకు మజ్జిగను శనివారం పంపిణీ చేశారు. ఆయన మట్లాడుతూ కూలీలకు దప్పిక తీరాలనే లక్ష్యంతో ప్రతి రోజు సరపరా చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఇందు కూరి రంగరాజు, వైసిపి జిల్లా నాయకులు మోకా రవి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కాశి పరివాజ్ కుమార్ పాల్గొన్నారు. ఉపాధి కూలీలు వెంకట పతిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.**ఆత్రేయపురం** ఉచ్చిలి కాలువ రేవులో శనివారం కనకదుర్గదేవి గుడి వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతలు పులవర్తి నాగరాజు అండ్ సన్స్ సహకారంతో వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే యాత్రికులు, ఇతర బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పేరూరి నాగేశ్వరరావు, కార్యదర్శి పట్నాల నాగరాజు, కోశాధికారి వెచ్చ నాగ వెంకట సుబ్రహ్మణ్యం, సభ్యులు పులవర్తి మణికంత, వెచ్చా నాగ వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న దృశ్యం

డ్రెయిన్, కల్వర్టు నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని పెద్ద కాలువ వద్ద ఉన్న పూలే విగ్రహం వద్ద నుంచి మహిమ ఆవరణ వరకు నిర్మిస్తున్న సిసి డ్రెయిన్, కల్వర్టు పనులను కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్‌లు శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కాలనీ వాసుల సౌకర్యార్థం రూ.6.75 లక్షల మున్సిపల్ జనరల్ నిధులతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

మండుతున్న ఎండలు- అమ్ముడుకాని 'బొండాలు'

- రగులుతున్న అన్నదాతలు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు.గత పది రోజుల నుంచి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి 40 నుంచి 46 వరకూ ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఉక్కపోతతో సామాన్య ప్రజలు విలవిలాడుతున్నారు. మరోవైపు మారుతున్న వాతావరణ పరిస్థితులు కారణంగా అనేకమంది రోగాల బారిన పడుతున్నారు దగ్గు, జలుబు, గొంతు నొప్పితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. ఇంకోవైపు అందరికీ అన్నం పెడుతున్న అన్నదాతలు ప్రభుత్వ విధానాలు కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మంచి ధర వస్తుందని, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఉమ్మడి జిల్లాలో 60 శాతానికి పైగా రైతులు బొండాలు ధాన్యం రకాన్ని పండించారు. అయితే ప్రభుత్వం ఈ ధాన్యం కొనుగోలుపై స్పష్టత ఇవ్వకపోవడంతో అన్నదాతలు రగిలిపోతున్నారు. ఇప్పటికే మూడు జిల్లాలలోనూ పలు ప్రాంతాల్లో ముమ్మరంగా కోతలు జరుగుతున్నాయి. మండుతున్న ఎండలు వేళ యంత్రాల ద్వారా పనులు పూర్తి చేస్తున్నారు. అయితే ప్రభుత్వం బొండాలు కొనుగోలు చేయకపోవడంతో మద్దతు ధర కన్నా తక్కువకు ప్రైవేటు వ్యాపారస్తులకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. ఒక్కో బస్తా వద్ద రూ.200 నుంచి 250 నష్టపోతున్నారు. కానీ అధికారులు మాత్రం కొనుగోలుపై దష్టి సారించడం లేదు.

-బొండాలు కొనుగోలుపై దుమారం

బొండాలు రకం ధాన్యం ఆశాజనకంగా పండడంతో పలువురు రైతులు అమ్మకాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ కాకినాడ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో పర్యటించారు. తప్పకుండా ఈ రకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ నేటికీ ఒక్క గింజ కూడా కొనలేదు.ఆయన పర్యటన జరిగి వారం రోజులు దాటుతున్నా అతీగతీ లేదు. మరోవైపు ఈనెల 19న కాకినాడ జెడ్‌పీ కార్యాలయ సమావేశ హాలులో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో బొండాలు కొనుగోలుపై స్పష్టత ఇవ్వాలని పలువురు అధికార, విపక్ష ప్రజాప్రతినిధులు పట్టుబట్టారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన సంకేతాలు రాకపోవడంతో అధికా రులు ఈ సందర్భంగా నీళ్ల నమిలారు. మంత్రులు చెల్లుబోయిన వేణు గోపాలకష్ణ, దాడిశెట్టి రాజా సమావేశంలో ఉన్నప్పటికీ బొండాలు కొనుగోలుపై నోరు మెదపలేకపోయారు. స్వయంగా ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, ఐ.వెంకటేశ్వరరావు, చిక్కాల రామచంద్రరావు తదితరులు ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. రైతుల సమస్యను నిర్లక్ష్యం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

అయినా పాలక పెద్దలు బొండాలు ఎప్పటి నుంచి కొనుగోలు చేస్తారో..ఎంత కొనుగోలు చేస్తారో.. పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడం విశేషం.

- కలవర పెడుతోన్న కరోనా

రెండేళ్ల క్రితం ప్రపంచాన్ని వణికించి లక్షల్లో ప్రాణాలను బలిగొన్న కరోనా మహమ్మారి ఉమ్మడి జిల్లాలో మరోసారి వ్యాప్తి చెందుతుంది. ఈ నెలలో ఇప్పటివరకు కాకినాడ జిజిహెచ్‌లో 65 పైనే కరోనా కేసులు నమోదయ్యాయి. అల్లూరి జిల్లా వై.రామవరానికి చెందిన 21 ఏళ్ల ప్రసాద్ ఈనెల కరోనా లక్షణాలతోనూ, డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెనికేరుకి చెందిన 25 ఏళ్ల యువకుడు సందీప్ కరోనా పాజిటివ్‌తో మరణించారు. దీంతో మరోసారి కరోనా అందర్నీ కలవరపెడుతోంది. రోజురోజుకీ కేసులు తీవ్రత పెరుగుదలతో జిల్లా వాసుల్లో ఆందోళన పెరుగు తోంది.ఈ నేపథ్యంలో అధికారులు నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలని కోరుతున్నారు.

7న అల్లూరి శత వర్ధంతి కవితల పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి - కాకినాడ

స్వాతంత్ర్య సమర యోధుడు, తెలుగు జాతి ముద్దు బిడ్డ అల్లూరి సీతా రామరాజు తెల్లవారి తూటాలకు బలైన మే 7వ తేదీన శత వర్ధంతి సంద ర్భంగా అల్లూరి సీతారామరాజు స్మారక కళా వేదిక, కాకినాడ వారి ఆధ్వర్యంలో అల్లూరి శత వర్ధంతి అమృతోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహణా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఔత్సాహికల నుండి ఈ దిగువ అంశాలపై 20 లైన్లకు మించకుండా, తమ కవితలు పోస్ట్ ద్వారా కానీ, స్వయంగా కానీ ఈ దిగువ చిరునామాకు ఈనెల 30వతేదీ లోగా చేరేట్లు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కవితల్లో న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన వాటికి ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు మెమెంటో, సర్టిఫికేట్ మే 7న అల్లూరి శత వర్ధంతి కార్యక్రమంలో ప్రముఖుల సమక్షంలో ప్రధానం చేస్తారన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్ ప్రధానం చేస్తారన్నారు. 1. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి పోరాట స్ఫూర్తి. 2. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ నిరతి.... ఈ అంశాలపై కవితలు రాయాల్సి ఉంటుం దన్నారు. కవితలు పంపవలసిన చిరునామా పి.ఎస్ఎస్ ఎన్.పి.శాస్త్రి, లిటరరీ సెక్రటరీ, అల్లూరి సీతారామ రాజు స్మారక కళా వేదిక, ఏపీ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అర్బన్ ఎంఆర్ఒ కార్యా లయం, కాకినాడకు పంపాలని సూచించారు.

సంచులను అందజేస్తున్న అడబాల ట్రస్ట్ సభ్యులు

వృక్షాలే మానవాళికి ఆత్మబంధువులు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

వృక్ష సంపద జీవా వర్ణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి జీవనోపాధి కల్పిస్తూ ఆత్మబంధువుగా నిలుస్తుందని గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు అన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి రక్షిత దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూతాపం వల్ల జీవరాశి మనుగడకు ముప్పు ముంచు కొస్తుందన్నారు. దట్టమైన అడవులను నరికి వేయడం, సహజ నిక్షేపాలను అంతూ పొంతూ లేకుండా తవ్వడం వల్ల పర్యావరణ సమతు ల్యత దారుణంగా దెబ్బతింటుందని అన్నారు . విలువైన భూ వనరులను పొదుపుగా వాడుకుని మన భవిష్యత్ తరాలకు అందించడం మనందరి కనీస ధర్మమని అన్నారు. ఇందుకు గాను విరివిగా మొక్కలు నాటి అవి పెరిగే వరకు సంరక్షించాలని సుబ్బారావు తెలిపారు. అనంతరం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, డాక్టర్ శిరీష ,రవిశంకర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

అమరవల్లి పంచాయతీ పరిధిలో ఉన్న తమ్మయ్య పేట గ్రామానికి తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పులి జయ బాబు తెలిపారు శనివారం తమ్మయ్య పేటలో మండల ప్రజా పరిషత్ నిధులతో సుమారు రూ.మూడు లక్షలతో పదివేల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి ట్యాంకు నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన చేశారు మండల ప్రజా పరిషత్ ద్వారా నిధులు అందించిన ఎంపిపి కారే సుధా శ్రీనివాస్‌కు కతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఎంపిటిసి గోగు లోవ కుమారి, జగన్నాథం, ధన బాబు, కాపు రెడ్డి, చొక్కా శివాజీ, తదితరులు ఉన్నారు

తాగునీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ జయబాబు

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి -కరప

కరప మండలం వేళంగి గ్రామం చెందిన ఇద్దరు యువకులు గోదావరి నదిలో ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పరామర్శించారు. శనివారం పితాని ఈశ్వరరావు కుమారుడు రాజేంద్ర ప్రసాద్, కొప్పిశెట్టి ఏడుకొండలు కుమారుడు మురళీ సాయి ప్రమాద వశాత్తు కే.గంగవరం మండలం కూళ్ళ వద్ద గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపిపి వెంకటేష్ శ్రీ లక్ష్మీ సత్తిబాబు పార్టీ మండల అధ్యక్షుడు చింత ఈశ్వరరావు ఉన్నారు.

ఎంఎస్ఎన్ పూర్వ విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి - కాకినాడ

విద్యలోనే కాకుండా సమాజానికి ఉపయుక్తమైన అంశాలపై దృష్టి పెట్టి నూతన ఆవిష్కరణలు చేస్తున్న ఎంఎస్ఎన్ పూర్వవిద్యార్థి వి.దుర్గాప్రసాద్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. పేద మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన దుర్గాప్రసాద్ భవన నిర్మాణ కార్మికులు శ్రమను గుర్తించి వారికి అనువుగా కదిలే నిచ్చెన(మొబైల్ లేడర్) ఆవిష్కరించారు. దీనికి గాను పేటెంట్ హక్కులను పొందారు. విద్యార్థిని ప్రోత్సహించి ఫిజిక్స్ టీచర్ ఎస్..భవాని తోడ్పాటు అందించారు.

ఈ సందర్భంగా పాఠశాలచైర్మన్ ఆదినారాయణ, లక్ష్మీ తులసి, కరస్పాండెంట్ ముతుకుమిల్లి శ్రీ విజయ్ దుర్గాప్రసాద్‌ను అభినందించారు. కార్యక్రమంలోదుర్గాప్రసాద్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రయివేటు పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆత్మీయ విందు జరిగింది.

దుర్గాప్రసాద్ ను సత్కరిస్తున్న ఎంఎస్ఎన్ యాజమాన్యం

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ఆఫీసర్స్ క్లబ్‌లో కిరణ్ మెమోరియల్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్న మెంట్‌ను శనివారం జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేహదారుఢ్యానికి క్రీడలు దోహదపడ తాయని బాల బాలికలు అందరూ క్రీడల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చార్శు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్ర రెడ్డి, కాకినాడ డిఎస్‌పి పి. మురళీకృష్ణారెడ్డి, కాకినాడ ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు, పోలీస్ అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కాకినాడ డిఎస్‌పి తదితరులు

కత్తిపూడిలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-శంఖవరం(అన్నవరం)

శంకవరం మండలం లోని కత్తిపూడి గ్రామలో ఏర్పాటుచేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కష్ణవేణి తెలిపారు. శనివారం శంఖవరం మండలం కత్తిపూడి లో ఉన్న వివేకా యువ నిర్మాణం సభ్యుల ఆధ్వర్యంలో కంప్యూటర్ ,ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే శిక్షణను ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు నెల రోజులు పాటు నిర్వహించే ఈ శిక్షణను 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో వివేక యువనిర్మాణ్ సభ్యులు లక్కీరామ్ ప్రసాద్ వెంకటేశ్వరరావు సురేష్ సీతారామ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ వేణి

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన

రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్

మా నమ్మకం నువ్వే జగనన్న...

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు,రీజనల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. పెద్దాపురం మండలం జి రాగంపేట గ్రామంలో శనివారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పిల్లి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేసిన ఎన్నికల హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథాకలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు,ఎంపీటీసీ కాలే అనురాధ,ఏ ఎం సి వైస్ చైర్మన్ బండారు వీరబాబు,వ్యవసాయ సలహా మండలి జిల్లా కమిటీ సభ్యులు ఏలేటి అనంతలక్ష్మి,మాజీ జడ్పిటిసి బంగారు కృష్ణ,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బోస్, దవులూరి దొరబాబు

పాతకోట వద్ద యువత రక్షణ చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కోటిపల్లి నుంచి యానాం వెళ్లే ఏటిగట్టు రోడ్డు పాతకోట వద్ద రాజవేరి సమీపంలో అత్యంత ప్రమాదకరంగా ఉంటోంది. ఇది గోదావరి చెంత ఉండటంతో పాటు పూర్తిగా ఎస్ ఆకారంలో ఉంటుంది. ఇక్కడ పెద్ద కాలువ టేకి డ్రైన్స్త్ర గోదావరిలో కలుస్తుంది. రాత్రి సమయంలో ఈ మలుపు కనిపించదు. దీంతో నేరుగా వాహనాలు వచ్చి కింద గోదావరిలోకి సుమారు 20 అడుగుల లోతులో పడి పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. రెండు మూడు సంఘటనల్లో కార్లు ఇందులో పడి కొందరు మరణించగా, పలువురు యువకులు మోటారు సైకిల్‌తో ఇందులో పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఇటీవల మరీ అధికమయ్యాయి. దీనిపై రహదారి భవనాల శాఖ హెచ్చరిక బోర్డులు పెట్టి చేతులు దులుపుకుంది. దీనికి శాశ్వత పరిష్కారం లేకపోవడంతో ప్రమాదాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయమై పాత కోట యువకులు ఆలోచన చేసి ప్రమాదాలు నివారణకు తమవంతు కషి చేయాలని నిర్ణయించారు. ఇక ప్రభుత్వాధికారులపై ఆధార పడకుండా వారే చందాలు వేసుకుని, ఈ ప్రమాదకర రోడ్డు పొడవునా ఇనుప స్తంభాలు వేసి వాటికి ఇనుప మెస్‌లు వేయించారు. గ్రామానికి చెందిన ఫీల్డ్ లేబర్ సొసైటీ అధ్యక్షులు అయితాబత్తుల సుబ్రహ్మణ్యం, ముంగి రమేష్, రాజేష్, డాక్టర్ రమేష్, సత్తిరాజు సహా 30 మంది యువకులు రూ.70 వేలు చందాలు వేసుకుని శ్రమదానం చేసి ఇనుప కంచె వేయించారు.

యువకులు దారి పొడవునా ఏర్పాటుచేసిన ఇనుపమెస్

యానాం వార్తలు

ముస్లిముల ప్రత్యేక ప్రార్థనలు

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి- యానం

రంజాన్ మాసం సందర్భంగా యానాం నియోజకవర్గంలో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు దీక్షలు విరమించి రంజాన్‌ను శనివారం వేడుకగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని చారిత్రాత్మక జామియా మసీదు,ఫెర్రీ రోడ్ లో ఉన్న ఎ క్యూబా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం యువకులు, పెద్దలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. గురువులు వారికి ఖురాన్ సందేశాన్ని అందించారు.ముస్లింలు అందరూ నూతన వస్త్రాలు, శిరస్సుపై కుఫీ లు ధరించి,సుగంధ పరిమళాలు వెదజల్లే అత్తర్లు పూసుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు. దేశంలో శాంతి సౌభ్రాత్వాలు వెల్లివిరియాలని సర్వ మానవాళి సుఖ శాంతులతో విలసిల్లాలని కోరుతూ ప్రార్థనలు జరిపారు.అనంతరం వారికి మత గురువులు ఉర్దూలో ప్రసంగించారు.అనంతరం ముస్లింలు అంతా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళనలకు ఎఐటియుసి మద్దతు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ ఉద్యోగులకు చెందిన ఎంపి ఎన్‌జిఒ అమరావతి జెఎసి ఆందోళనకు కాకినాడ జిల్లా ఎఐటియుసి సంపూర్ణ మద్దతు ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే సామూహిక ధర్నాకు ఎఐటియుసి అనుబంధ ప్రజా సంఘాల మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, సిపిఎస్ రద్దు చేస్తానని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఉద్యోగులకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. ఆప్కాస్ విధానం వల్ల ఎన్నడూ లేని విధంగా కార్మికుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పిఎఫ్ ఈఎస్ఐ కోసం అయితే తప్పనిసరిగా విజయవాడ వెళ్లాలని అధికారులు సూచిస్తు న్నారన్నారు. అందుబాటులో ఉండే కార్యాలయంలో పనులు జరగడం లేదని, అందుకే ఆప్కాస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్రసాద్ అన్నారు. ఈ నెల 25 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సామూహిక ధర్నా, 29 సచివాలయాలు వద్ద ఆందోళనలకు ఉద్యోగులు తలపెట్టిన ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రసాద్ తెలియజేశారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కురసాల కన్నబాబు, వైసిపి నాయకులు

ఘనంగా ఎంఎల్‌సి తోట పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి-మండపేట

పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పుట్టినరోజును మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైసిపి యువనేత తోట పృథ్వీ, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్ ల ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోట పుట్టినరోజు సందర్భంగా పట్టణ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు మొండి భవాని, కొవ్వాడ బేబి, పట్టణ జెసిఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, వైసిపి నాయకులు మురళి, అప్పన్నబాబు పాల్గొన్నారు.

నిలకడగా బాలుని ఆరోగ్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సర్జరీ అయిన బాలుడు

పిచ్చి కు క్క దాడిలో గాయా ల పాలై చికిత్స పొందు తున్న మూడేళ్ల చిన్నారి హేమంత్ ఆరోగ్యం నిలకడగా ఉందని కాకినాడ జిజిహెచ్ వైద్యులు తెలిపారు. కాజులూరు మండలం తిప్పరాజుపాలెం గ్రామానికి జట్టి దుర్గారావు, పావని మొదటి సంతానమైన హేమంత్ శుక్రవారం ఉదయం ఆడుకోవడానికి కిందకు దిగుతుండగా అక్కడే ఉన్న పిచ్చి కుక్క బాలుడిపై దాడి చేసింది. దీంతోమ తీవ్రంగా గాయపడిన హేమంత్‌ను తల్లితండ్రులు కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. శనివారం బాలుడికి ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించడంతోపాటుగా, ప్రత్యేక వైద్య బృందం బాలుడిని పర్యవేక్షిస్తోంది. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరిడెంట్ డాక్టర్ హేమలత దేవి మాట్లాడుతూ బాలుడికి ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు.

చంద్రబాబుపై దాడికి ఖండన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రతిపక్ష నేత చంద్రబాబుపై మీద దాడి చేయించడాన్ని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడూ రాష్ట్రంలో దుర్మార్గపు పరిపాలన కొనసాగుతోందని అన్నారు. తక్షణమే మంత్రిని డిస్మిస్ చేయాలని ధర్మాపాళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 369/2022 in O.S.No. 379/2022

Between:
Sri Yasarapu Apparao and others
...Petitioners /Plaintiffs
AND
Sri Yasarapu Veera Peddi Raju and Others
...Respondents /Defendants

5th Respondent /Defendant:
Sri Gullapalli Ashwini, D/o. Ganesh, Hindu, Female, 30 Years, Properties, D.No. 67/9/25, Subbarao Nagar, Quoripeta, Rajaahandravaram, Cell: 85208 67858

పై నెంబరు పిటీషనులో /దావాలో పిటీషనర్లు /వాదులు అయిన మేము పిటీషను /దావా దాఖలు చేసిన దర్మిలా 5వ రెస్పాండెంటు /5వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారు నోటీసులు /సమనులు పంపించి యున్నప్పటికీ మీరు తీసుకొనని కారణముగా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా 5వ రెస్పాండెంటు /5వ ప్రతివాది అయిన మీకు నోటీసులు /సమనులు అమలు నిమిత్తం వాయిదా వేసియున్నారు. వాయిదా తేదీ **ది.01-05-2023వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలెను.** లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడును అని ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

వాయిదా తేదీ: 01-05-2023

ముద్దన శ్రీనివాసరావు, న్యాయవాది, తాడేపల్లిగూడెం. సెల్: 99483 37320